

మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి రజిత

## పిల్లలకు కంటి పరీక్షలు చేయించాలి

కలెక్టరేట్, ఏప్రిల్ 5 : ఆరేండ్లలోపు పిల్లలకు కంటి పరీక్షలు చేయాలని జిల్లా వైద్యాధికారి ఎస్ రజిత సూచించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు.. శనివారం కలెక్టరేట్‌లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్‌వాడీలో ఏప్రిల్ 7 నుంచి పిల్లలందరికీ కంటి పరీక్షలు, స్మార్ట్ చెక్ 42 ద్వారా అంగన్‌వాడీ పిల్లలల్లో పెరుగుదల లోపాలను తొలి దశలోనే గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. భవిష్యత్తులో సమస్య తీవ్రతను తగ్గించేలా స్క్రీనింగ్ చేయాలని తెలిపారు. వాటితో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు చేయాలని సూచించారు. డీఐవో డా. సంపత్ కుమార్, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం ఆఫీసర్ నయీమ్ జహా, ఆర్‌బీఎస్‌కే వైద్యులు ఫార్మాసిస్టులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



మాట్లాడుతున్న రైతు సంఘం మండలాధ్యక్షుడు పెంటయ్య

చందుర్తి, ఏప్రిల్ 5 : ఎన్నికలకు ముందు రైతాంగానికి ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతూ కాలయాపన చేస్తోందని రైతు సంఘం మండల అధ్యక్షుడు చిలుక పెంటయ్య ధ్వజమెత్తారు. శనివారం మండల కేంద్రంలో రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆర్థిక తోడ్పాటు, పంటల బీమా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలో దాదాపు 450 పైచిలుకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ కాలేదన్నారు. అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీతో పాటు రూ. 500 బోనస్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సంటి బాబురావు, నాయకులు నల్మాస్ రవీందర్ రెడ్డి, కొమ్ము శంకర్, దమ్మ ఆనంద్, మాజీ ఎంపీటీసీ రమేశ్‌రావు, లచ్చిరెడ్డి, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులతో బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి

ముస్తాబాద్, ఏప్రిల్ 5 : యువత చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి యువతకు పిలుపునిచ్చారు. మండలంలోని చిప్పలపల్లి గ్రామ శివార్‌లో డార్క్ టు లైటు ఎన్‌జీవో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విలేజ్ టు విలేజ్ క్రికెట్ టోర్నమెంట్‌కు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకట స్వామి పాల్గొని క్రీడలను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత మొబైల్ ఫోన్లలోని ఆన్‌లైన్ గేమ్స్‌కు దూరంగా ఉండి, క్రీడలపై ఆసక్తి పెంచుకుంటే మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు. డార్క్ టు లైట్ ఎన్‌జీవో ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్న బొడ్డు తిరుపతిని అభినందించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్లు విజయ్, సంపత్, అబ్బు, ముడపెల్లి. రాజు, సాయి,క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాజన్న గోశాల, అన్నదాన ట్రస్ట్‌కు భక్తుల విరాళం

వేములవాడ టౌన్, ఏప్రిల్ 5 : రాజన్న ఆలయ అన్నదాన ట్రస్ట్‌కు ఇద్దరు భక్తులు శనివారం ఆలయ అధికారులకు విరాళాన్ని అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన మదికంటి సృజన్–స్వాతి దంపతులు గోశాలకు రూ. లక్ష , అన్నదాన ట్రస్ట్‌కు రూ. 1,50,000, స్వామివారికి రూ. 63,638, సిరిసిల్లకు చెందిన నిమిషకవి శ్రీకాంత్–సరస్వతి దంపతులు రూ.1,41,116 ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, ఏఈవో జయకుమారికి చెక్కులను అందజేశారు. వారి వెంట ఆలయ విశ్రాంత ఏఈవో ఆగమరావు ఉన్నారు.

## మత్తులో బాలుడి వీరంగం

- ఇంట్లోనే బంధించిన స్థానికులు
- అదుపులోకి తీసుకున్న పోలీసులు

వేములవాడ, ఏప్రిల్ 5 : పట్టణంలోని గాంధీనగర్‌లో బాలుడు మత్తులో వీరంగం సృష్టించాడు. శనివారం ఇంట్లో ఉన్న సోదరిని చితకబాదాడు. మందలించిన తల్లిపై కూడా బండరాయితో కొట్టేందుకు వెళ్లగా స్థానికులు వెళ్లి అడ్డుకున్నారు. మత్తులో ఉండడంతో ఎవరూ అడ్డం వచ్చినా దాడికి ప్రయత్నించగా, స్థానికులు ఆయనను ఇంట్లో బంధించారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి 108లో బాలుడిని దవాఖానకు తరలించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన సదరు బాలుడు కత్తితో ఒక్కసారిగా రోడ్డుమీదకు రావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు.

## బాధిత కుటుంబానికి సాయం

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 5 : మండలకేంద్రానికి చెందిన పాలోజీ శ్రీనివాస్ కొంత కాలంగా పక్షవాతంతో ఇబ్బంది పడుతున్నాడు. విషయం తెలుసుకున్న లయన్స్‌క్లబ్ సభ్యులు శనివారం సదరు కుటుంబానికి పరామర్శించి, వీల్‌చైర్, రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు కోట సతీశ్‌కుమార్, సభ్యులు నాయిని భాస్కర్ రెడ్డి, పీ. రామచంద్రం, నంది కిషన్, సద్ది లక్ష్మారెడ్డి, వంగాల రవీందర్, కొలనూరి శంకర్, రావుల ముత్యంరెడ్డి ఉన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకే శిలాఫలకం ధ్వంసం



ధ్వంసమైన శిలాఫలకం

చందుర్తి, ఏప్రిల్ 5 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ఓర్వలేకే శిలాఫలకాలను దుండగులు ధ్వంసం చేస్తున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య మండిపడ్డారు. దేవునితండాలో మహిళా సంఘ భవన నిర్మాణానికి సుమారు రూ. 5 లక్షల 50 వేలతో నిర్మించి, శిలాఫలం ఏర్పాటు చేశారు. కాగా, శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో గ్రామస్తులు బీఆర్ఎస్ నాయకులకు సమాచారం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ, శంకుస్థాపన శిలాఫలకాన్ని ధ్వం సం చేయడాన్ని చూస్తుంటే అరాచకాలు ప్రారంభమైనట్లు స్పష్టమవుతుందన్నారు. ఆకతాయిల వల్ల అన్ని పార్టీల నాయకులకు చెడ్డపేరు వస్తుందని, శిలాఫలకం ధ్వంసం చేయడం సరికాదని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అన్ని పార్టీలకు ఉందని నాయకులు పేర్కొన్నారు. దుండగులను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు.



సిరిసిల్ల టౌన్ : బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వేములవాడలో: బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



ఎల్లారెడ్డిపేట: జగ్జీవన్ రామ్ జయంతిలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

# ఊరూరా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు**

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 5: జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో శనివారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటం వద్ద నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, బత్తుల వనజ, అగ్గి రాములు, మాట్ల మధు, కుంబాల మల్లారెడ్డి, లింగంపల్లి సత్యనారాయణ, రమణారావు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 5 : మండలకేంద్రంలో బాబూ జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను కొనియాడారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు గుల్లపల్లి నర్సింహారెడ్డి, సీత్యానాయక్, ఎన్గందుల నర్సింలు, రాధారపు శంకర్, మందాటి రాము, ఉల్లిబాబు, స్వామి, సుధాకర్, బంటి ఉన్నారు.

ఇల్లంతకుంట, ఏప్రిల్ 5 : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ప్రజలు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు ఉన్నారు.

ముస్తాబాద్, ఏప్రిల్ 5 : మండలంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చెర్ పర్సన్ తలారీ రాణి, వివిధ పార్టీ నాయకులు బొంపెల్లి సురేందర్‌రావు, బాల్‌రెడ్డి, అంజాగౌడ్, కొమ్మెట రాజు, కొమ్ము బాలయ్య, చాకలి రమేశ్, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎం మనోహర్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, నర్సయ్య, మల్లయ్య, స్వామి, ఎంపీడీవో భీరయ్య, తహసీల్దార్ సురేశ్, ఎస్ఐ గణేశ్ పాల్గొన్నారు.

వేములవాడ, ఏప్రిల్ 5: వేములవాడలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏగమంటి ఎల్లారెడ్డి, ముక్తికాంత అశోక్, మల్లారపు ప్రశాంత్, గురిజాల శ్రీధర్, చిలుక బాబు, పరశురాములు, సాయి భరత్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

బోయినపల్లి, ఏప్రిల్ 5: తహసీల్దార్ కార్యాలయంతో పాటు బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కే కొండయ్య మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సీనియర్ నాయకులు గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, రమేశ్, రవి, రాజు, అనిల్, రాజు కమలాకర్ ఉన్నారు.

చందుర్తి, ఏప్రిల్ 5 : తహసీల్దార్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి తహసీల్దార్ శ్రీనివాస్ పూలమాలను వేసి, నివాళులర్పించారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత, ఆర్ఐ మహేందర్, శ్రీనివాస్, నవీన్ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

కోనరావుపేట, ఏప్రిల్ 5 : మండలంలోని మంగళ్లపల్లిలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, గడ్డం నర్సయ్య పాల్గొన్నారు.

రుద్రంగి, ఏప్రిల్ 5: మండల కేంద్రంతో పాటు మానాల గ్రామంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుధాకర్, కార్యదర్శి బాబు, నాయకులు జక్కు మోహన్, రవీందర్, వంశీ, లక్ష్మీనారాయణ, దీలిప్ పాల్గొన్నారు.

వీర్నపల్లి, ఏప్రిల్ 5 : మండల పరిషత్ కార్యాలయంతో పాటు పలు గ్రామాల్లో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, మాజీ సర్పంచ్ పాటి దినకర్, ఎంపీడీవో వాజిద్, ఏఎంసీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, బీఎస్పీ మండలాధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్, మాజీ ఎంపీటీసీ అరుణ్‌కుమార్ ఉన్నారు.

## జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నాం : కలెక్టర్



నివాళులర్పిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, ఏప్రిల్ 5 : బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఎస్పీ మహేశ్ బీ గితె, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపతో కలిసి బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్‌కుమార్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎస్సీ అభివృద్ధి అధికారి రాజ మనోహర్‌రావు, ఆయా శాఖల అధికారులు, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నేతన్నలు

# కొనసాగుతున్న నేతన్నల సమ్మె

- ఐదో రోజు ర్యాలీ, నిరసనలు
- రేపు 24గంటల దీక్షలకు పిలుపు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ) : డిమాండ్లు పరిష్కరించాలని నేతన్నలు చేపట్టిన నిరవధిక సమ్మె ఐదో రోజుకు చేరింది. శనివారం తమకు న్యాయం చేయాలంటూ ఫ్లకార్డులు పట్టుకొని బీవైనగర్ నుంచి ర్యాలీ తీసి, గోపాల్‌నగర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ నెల 7 నుంచి 24 గంటల నిరాహార దీక్ష చేస్తామని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్, జిల్లా అధ్యక్షుడు కోడం రమణ ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన చీరెల ఉత్పత్తికి పవర్‌లూం, వార్పిన్ కార్మికులకు మెరుగైన కూలీ నిర్ణయించాలని, ఇతర డిమాండ్ల పరిష్కారానికి చేనేత జౌళీశాఖ అధికారులు ఏమాత్రం చొరవ చూపడం లేదని విమర్శించారు. గత అయిదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న కార్మికులపై అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. 7న చేపట్టబోయే నిరాహార దీక్షకు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమ్మెకు ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్క దేవదాస్, సిరిమల్ల సత్యం, కుమ్మరి కుంట కిషన్, ఉడుత రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ ఆర్పీఎల్ విజేతగా రక్షక్ రేంజర్స్



పోలీసు జట్టుకు కప్‌ను అందజేస్తున్న ప్రభుత్వ విప్, ఎస్పీ

వేములవాడ, ఏప్రిల్ 5 : వేములవాడలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో పోలీస్ రక్షక్ రేంజర్స్ జట్టు విజేతగా నిలిచింది. వేములవాడ పట్టణంలోని బాలానగర్ మైదానంలో శనివారం నిర్వహించిన ఈ టోర్నీలో గ్రూప్–ఏలో జస్టిస్ జాగ్వార్స్ (న్యాయవాదులు), లయన్ లెజెండ్స్ (లయన్స్ క్లబ్ సభ్యులు), మెడికో మార్వెల్స్ (వైద్యులు) జట్లు, గ్రూపు–బీలో రక్షక్ రేంజర్స్ (పోలీస్), బ్లాక్ బోర్డ్ బ్లాస్టర్స్ (ఉపాధ్యాయులు), హెడ్ లైన్ హిట్టర్స్ (పాత్రికేయులు) జట్లు పోటీపడ్డాయి. లీగ్ దశలో ఉత్తమ ప్రతిభ చూపిన జస్టిస్ జాగ్వార్స్, రక్షక్ రేంజర్స్ జట్ల మధ్య శనివారం ఉదయం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న రక్షక్ రేంజర్స్ జట్టు 13.5 ఓవర్లలో 99 పరుగులు చేసి, ఆల్ అవుట్ అయ్యారు. అనంతరం వంద పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన జస్టిస్ జాగ్వార్స్ జట్టు 11.3 ఓవర్లలో కేవలం 43 పరుగులు మాత్రమే చేసి ఆల్ అవుట్ అయ్యారు. ఫలితంగా రక్షక్ రేంజర్స్ జట్టు 55 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి, ఐఎంఏ ఆర్‌పిల్ ట్రోఫీని కైవసం చేసుకుంది. రక్షక్ రేంజర్స్ ఆటగాడు సీహెచ్ రాజు బ్యాటింగ్లో 17 బంతుల్లో 25 పరుగులతో నాట్ అవుట్‌గా నిలవడంతో పాటు మూడు ఓవర్లు బౌలింగ్ చేసి, తొమ్మిది పరుగులు మాత్రమే ఇచ్చి కీలకమైన మూడు వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. రన్నర్స్‌గా నిలిచిన జస్టిస్ జాగ్వార్స్ జట్టులో బర్ల శ్రీను వేసిన మూడు ఓవర్లలో కేవలం 12 పరుగులు మాత్రమే ఇచ్చి నాలుగు వికెట్లు సాధించి ఉత్తమ బౌలర్ అవార్డు పొందారు. మహిళా వైద్యుల మధ్య జరిగిన పోటీలో వేములవాడ వైద్యులతో కూడిన శక్తి వారియర్స్ జట్టు సిరిసిల్ల వైద్యులతో కూడిన రుద్రమ రైడర్స్‌పై విజయం సాధించి ట్రోఫీ కైవసం చేసుకున్నారు. విజేతలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేశ్ బీ గితె ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్ శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ లీలా శిరీష, ఉపాధ్యక్షుడు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్, కార్యదర్శి డాక్టర్ అభినయ్, సీనియర్ వైద్యులు డాక్టర్ సత్యనారాయణ స్వామి, డాక్టర్లు మనోహర్, ఆనంద రెడ్డి, శోభారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, గవర్నమెంట్ లీడర్ బొడ్డు ప్రశాంత్, పట్టణ సీఐ వీర ప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఆయా జట్ల కెప్టెన్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## యువకులకు సన్మానం

కోనరావుపేట, ఏప్రిల్ 5 : మండలంలోని కొండాపూర్‌లో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పోశవేణి అభినయ్, గొల్లపల్లి వివేక్‌ను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య శాలువాతో సన్మానించారు. యువకులు తమ లక్ష్యానికి అనుగుణంగా ఉద్యోగం సాధించడం హర్షనీయమన్నారు. ఇక్కడ గ్రామస్తులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేవయ్య

## ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పిస్తాం


**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ రూరల్, ఏప్రిల్ 5 : ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పనే ధ్యేయంగా పని చేస్తామని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని రుద్రవరంలో జాతీయ ఉపాధిహామీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో ఉపాధి లేక ఇబ్బంది పడడం చూసిన వాడిగా తమకు ఉపాధి కల్పించడం కోసం పనులు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, కాంగ్రెస్ మండలాధ్యాక్షుడు పిల్లి కనుకయ్య, ఎంపీడీవో మల్హోత్రా, సింగిల్ విండో చైర్మన్ కృష్ణదేవరావు నాయకులు పాల్గొన్నారు.

**బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి**

బాబు జగ్జీవన్ రామ్ ఆశయసాధనకు కృషి చేస్తామని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని చెక్కపల్లి గ్రామంలో జగ్జీవన్ రామ్ జయంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు రంగు వెంకటేశ్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, అనిల్, కరుణాకర్ పాల్గొన్నారు.

# విశ్రాంత జవాన్‌కు ఘన సన్మానం



రవిని సన్మానిస్తున్న సభ్యులు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 5 : నారాయణపూర్‌నకు చెందిన విశ్రాంత ఆర్మీ జవాన్ పంతంగి రవిని నారాయణపూర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. జ్ఞాపికను అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు నిమ్మ నారాయణరెడ్డి, సంస్థ చైర్మన్ మోతె దేవిరెడ్డి, సభ్యులు వంగల దేవిరెడ్డి, లద్దునూరి తిరుపతి, గ్రామస్తులు ఉన్నారు.

## రేపాకలో చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న గ్రామస్తులు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 5 : మండలంలోని రేపాక గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని గ్రామస్తులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెసవికాలం సందర్భంగా ఎండలు ముదురుతున్నందున ప్రయాణికులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయాలనే సంకల్పంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో గుర్రం భూపతి రెడ్డి, ముంశాద్ హైమద్, వెగ్గలం సత్తయ్య, మహమ్మద్ మహమూద్, సాదిక్, షబ్బీర్, రమేశ్, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, తిరుపతి, భూపతి, దిలీప్, కుర్షీద్ తదితరులు ఉన్నారు.

## ఆలయ ఉద్యోగికి ఉద్యోగోన్నతి



ఉత్తర్వులు అందజేస్తున్న ఆలయ ఈవో

వేములవాడ టౌన్, ఏప్రిల్ 5 : వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న గట్టు గౌతమ్‌కు సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతి కల్పించినట్లు ఉత్వర్వులను శనివారం ఆలయ ఈవో వినోద్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, ఉద్యోగులు గౌతమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి చేయూత

ముస్తాబాద్, ఏప్రిల్ 5 : మండలంలోని చిప్పలపల్లిలో పేద కుటుంబానికి చెందిన చందనబాల ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానికులు చిప్పలపల్లి వాట్సాప్ గ్రూపుల్లో బాధితుడి కుటుంబ పరిస్థితిని పెట్టడంతో పలువురు దాతలు స్పందించారు. కాగా, శనివారం రూ. 30 వేలు జమచేసి బాధిత కుటుంబానికి అందజేశారు. మాజీ సర్పంచ్ గాడిచర్ల దేవయ్య, లక్ష్మణ్ గుప్తా, రాజయ్య గాడిచర్ల రామచంద్రం, బాలయ్య, మహేశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ Wanted Sales Executives @ Karimnagar, Unic Chem Technologies to make Best Future in Water Treatment Plants & Chemicals. Ph: 9573244611, raju@unicchem.com
NT-330931

HOUSE FOR SALE



★ కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును, కరీంనగర్ విద్యారణ్యపురి రోడ్ నెం–1 లోని ఆర్యన్ హాస్పిటల్ వెనుక బిల్డింగ్ 4 గుంటలు అమ్మబడును. Cont: ఆర్యన్ హాస్పిటల్ నందు సంప్రదించగలరు.
NTK-337565

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189